మీ గళం.. మా కలం...

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 9912580066


రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :181 ఎడిటర్: గొడిశాల సోమయ్య శుక్రవారం 29-11-2024 పేజీలు :4 వెల : 2రూ

## ఇది కదా కావాల్సింది



నమస్తే హైదరాబాద్ : ఏడాది పాలన పూర్తిచేసుకుంటున్న రేవంత్‌రెడ్డి ప్రభుత్వం..రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తోంది. ఇదే క్రమంలో రైతులకు మరో శుభవార్త వినిపించేందుకు తెలంగాణ సర్కారు సమాయత్తమవుతోంది. మొత్తం 3 విడతల్లో రూ. 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతుల అకౌంట్లలో డబ్బులు జమ చేసింది..రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. అర్హులైన రైతుల ఖాతాల్లో మొత్తం 18 వేల కోట్ల రూపాయలు జమ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే అర్హతలు ఉన్నా కొంతమంది రైతులకు రుణమాఫీ జరగలేదు. రేషన్ కార్డులు లేకపోవడం, ఆధార్, బ్యాంకు ఖాతాల్లో పేర్లు, నంబర్లు తప్పుగా ఉండటం వంటి కారణాలతో వారికి మాఫీ వర్తించలేదు. ఇలాంటి వారి సంఖ్య 3 లక్షల పై చిలుకు వరకు ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. ఇప్పటికే స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన అధికారులు.. అలాంటి రైతుల వివరాలు సేకరించారు. ఆ రైతుల ఖాతాల్లో రుణమాఫీ మొత్తాన్ని ప్రభుత్వం జమ చేసే అవకాశం ఉంది. ఈ నెల 30న పాలమూరులో జరిగే రైతుసభలో రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేస్తారని చెబుతున్నాయి..ప్రభుత్వ వర్గాలు.రైతు భరోసా పథకంపైనా కీలక నిర్ణయం తీసుకోనుంది తెలంగాణ ప్రభుత్వం. ఈ ఏడాది రైతు భరోసా కింద ఇచ్చే 15 వేలకు బదులు..రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ వర్తింపజేసే అవకాశం ఉందంటున్నాయి..ప్రభుత్వ వర్గాలు. దాంతో రైతులకు మరింత మేలు జరిగే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

## మంత్రి కొండా సురేఖకు బిగ్ షాక్



నమస్తే హైదరాబాద్ : హైదరాబాద్: మంత్రి కొండా సురేఖపైప్రముఖ నటుడు నాగార్జున దాఖలు చేసిన క్రిమినల్ పరువు నష్టం దావాపై నాంపల్లిలోని ప్రజా ప్రతినిదుల కోర్టులో ఇవాళ (గురువారం) విచారణ జరిగింది. ఈ సందర్భంగా న్యాయ స్థానం కీలక తీర్పు ఇచ్చింది. నాగార్జున తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ 'కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలతో అక్కినేని నాగార్జున కుటుంబం మానసికంగా కుంగిపోయింది. ఆమె వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయి. ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి' అని కోరారు. ఇందుకు సుప్రియ సాక్ష్యాన్ని కోర్టు పరిగణనలోకి తీసుకుంది. పిటిషన్ తరుపు న్యాయవాది వాదనలకు న్యాయస్థానం ఏకీభవించింది. మంత్రి కొండా సురేఖ మీద నాంపల్లి ప్రజా ప్రతినిదుల కోర్టు కేసు నమోదు చేసింది. నాగార్జున వేసిన పిటిషన్‌ను కాగ్నిజెన్స్‌లోకి కోర్టు తీసుకుంది. మంత్రి కొండా సురేఖపై కేసు నమోదు చేయాలని నాంపల్లి కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. %జజ% నెంబర్ 490/2024, 356%దీచీ% యాక్ట్ కింద కొండా సురేఖపై కేసు నమోదు చేసింది. సురేఖకు నాంపల్లి కోర్టు సమన్లు జారీ చేసింది. డిసెంబర్ 12వ తేదీన వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశించింది.ప్రముఖ నటులు అక్కినేని నాగచైతన్య, సమంత విడిపోవడానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ కారణమంటూ మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. మంత్రి వ్యాఖ్యలను అక్కినేని నాగార్జున తీవ్రంగా ఖండించారు. సినీ ఇండస్ట్రీ మొత్తం మంత్రి వ్యాఖ్యలను తప్పుబట్టింది. చివరకు కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టును నాగార్జున ఆశ్రయించారు. క్రిమినల్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ రోజు (గురువారం) నాంపల్లి కోర్టులో పిటిషన్ విచారణ జరిగింది. ప్రొసిజర్ ప్రకారం పిటిషనర్ వాంగ్మూలాన్ని న్యాయస్థానం రికార్డు చేసింది. నాగార్జున స్టేట్‌మెంట్ తర్వాత సాక్షుల స్టేట్‌మెంట్‌లను రికార్డ్ చేసింది.

## సీతక్కకు రేవంత్ రెడ్డి అదిరిపోయే గిఫ్ట్



నమస్తే హైదరాబాద్ : ములుగు: ములుగు నియోజకవర్గంలో కొత్తగా మల్లంపల్లి మండలం ఏర్పాటు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. మల్లంపల్లి మండలం ఏర్పాటు చేస్తూ రెవెన్యూ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన మాటను పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క నిలబెట్టుకున్నారు. మంత్రిగా ఏడాదిలోపే మల్లంపల్లి మండలాన్ని ఏర్పాటుకు మంత్రి సీతక్క కృషిచేశారు. మల్లంపల్లి ప్రాంత ప్రజల పదేళ్ల ఆకాంక్షను మంత్రి సీతక్క నెరవేర్చారు.కొత్తగా మల్లంపల్లి మండల ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జ్ , రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలకు మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... మల్లంపల్లి ప్రత్యేక మండలం కోసం ప్రజల 10 సంవత్సరాలుగా ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి పాదయాత్ర చేసి మల్లంపల్లి మండల ఏర్పాటు చేస్తామని మాటిచ్చారని గుర్తుచేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలం కోసం అలుపెరగని పోరాటం చేసి మండలాన్ని సాధించుకున్న మల్లంపల్లి ప్రాంత ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మల్లంపల్లి మండలం ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి మల్లంపల్లి ప్రాంత ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. త్వరగా జీవో రావడానికి కృషి చేసిన మంచి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్

నమస్తే హైదరాబాద్ : దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు జరిగింది. రద్దీగా ఉండే ప్రశాంత్ విహార్‌లో ఓ స్వీట్ షాప్ వద్ద బాంబు పేలింది. పీవీఆర్ మల్టీప్లెక్స్ సమీపంలో పేలుడు జరగడం తీవ్ర కలకలం రేపింది. పేలుడు సమాచారంతో వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. అగ్నిమాపక సిబ్బంది కూడా అక్కడికి చేరుకున్నారు. పేలుడు జరిగిన ప్రాంతంలో తెల్లని పౌడర్ ను పోలీసులు గుర్తించారు. ఉదయం 11.48 గంటలకు పేలుడు జరగడంతో ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. పేలుడుకు గల

2లో

## ఇంతకీ ఏం జరిగిందంటే?



నమస్తే హైదరాబాద్ : మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలను తెలంగాణ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఖండించింది. సిరిసిల్ల కలెక్టర్‌ను ఉద్దేశించి మాజీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యంగ్య వ్యాఖ్యలకు తెలంగాణ ఐపీఎస్ ఆఫీసర్స్ అసోసియేషన్ కౌంటర్ ఇచ్చింది. నిబద్ధత కలిగిన హోదాలో ఉన్న ఆల్ ఇండియా సర్వీస్ అధికారిపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఐపీఎస్‌లు తప్పు పట్టారు. ఒక సభలో ప్రసంగిస్తూ మాజీ మంత్రి కేటీఆర్ సిరిసిల్ల కలెక్టర్‌పై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఆయనొక సన్నాసి, కాంగ్రెస్ కార్యకర్త అనే నిందలు వేస్తూ కలెక్టర్ హోదాలో ఉన్న వ్యక్తిపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు.
కేటీఆర్ చేసిన ఈ వాక్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. బాధ్యత కలిగిన ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ ఇలాంటి వ్యాఖ్యలు చేయటం సరికాదని అధికారులు భావిస్తున్నారు. త్వరలో తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని అప్పుడు ఈ అధికారులు అందరినీ గుర్తుపెట్టుకుంటామని కేటీఆర్ కలెక్టర్‌ని ఉద్దేశిస్తూ హెచ్చరించారు. కలెక్టర్‌నే కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న పోలీసులందరీని కూడా గుర్తుపెట్టుకుంటామని కేటీఆర్ హెచ్చరించారు. దీంతో తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘం కేటీఆర్ వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకించింది. ఒక ప్రెస్ నోటును రిలీజ్ చేస్తూ కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించింది

## నెరవేరిన ఎన్నో ఏళ్ల కల



నమస్తే హైదరాబాద్ : వరంగల్: ఉమ్మడి వరంగల్ వాసులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న కాజీపేట కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. విభజన హామీలలో మరో హామీని కేంద్రం ప్రభుత్వం నెరవేర్చింది. ఖాజీపేటలో రైల్వే తయారీ యూనిట్(ఆర్ ఎం యు) ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖాజీపేటలోని వ్యాగన్ ఫ్యాక్టరీని కేంద్ర రైల్వేశాఖ అప్ గ్రేడ్ చేసింది. ఈ మేరకు సౌత్ సెంట్రల్ రైల్వే జీఎంకు రైల్వే బోర్డు లేఖ రాసింది. 55 ఏళ్లుగా ఇక్కడి ప్రజలు, ఉద్యోగులు కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆందోళనలు చేస్తున్నా తెలిసిందే. 2014లో ఏపీ విభజన చట్టంలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై కేంద్రం ప్రభుత్వం హామీ ఇచ్చింది. 2023లో వ్యాగన్ తయారీ పరిశ్రమపై ఓ ప్రకటన చేసింది కానీ అమల్లోకి రాలేదు. మరోవైపు దక్షిణ భారతదేశానికి గేట్‌వేగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా చేయాలని పలువురు ఎన్నో ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ఉత్తర, దక్షిణ ధ్రువాలను కలపడంతో పాటు బొగ్గు రవాణాలో కీలకంగా ఉన్న కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఎంతో ప్రయోజనం కలగనుంది.కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ.. ఇక్కడి ప్రజల ఎన్నో ఏళ్ల కల. 2014లో రాష్ట్ర విభజన చట్టంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఇందు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం 150 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. అయితే 2017లో దేశంలో ఎక్కడ కూడా కోచ్ ఫ్యాక్టరీల అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీనికి విరుద్ధంగా2018 ఏప్రిల్‌లో మహారాష్ట్రలోని లాతూర్‌లో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు రూ. 625కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఒత్తిడి పెరగటంతో 2023 జూలై 8న కాజీపేటలో 160 ఎకరాల్లో రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమకు ప్రధాని మోదీ భూమి పూజ చేశారు. 2025లోగా పూర్తయ్యేలా రూ. 521కోట్లతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పనులు జరుగుతున్నాయి. అయితే కోచ్ ఫ్యాక్టరీతో సుమారు 60వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని.. వ్యాగన్ పరిశ్రమ ద్వారా 2వేల మందికి కూడా ఉపాధి లభించే అవకాశాలు లేవని స్థానికులు పేర్కొంటున్నారు.

# ఢిల్లీలో పేలుడు.. హైటెన్షన్


కారణాలు ఇంకా తెలియరాలేదు. పేలుడుతో ప్రాణ నష్టం జరగలేదని అధికారులు స్పష్టం చేశారు. ఆ ప్రాంతంలో ఆటో పార్క్ చేసిన డ్రైవర్ స్వల్పంగా గాయపడ్డారని పోలీసులు వివరించారు. పేలుడు జరిగిన తర్వాత ఆ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఆ ఏరియాను ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు. పేలుడుకు గల కారణం ఏంటి అని లోతుగా విచారిస్తున్నారు.

## తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గాన్ని సన్మానించిన చైర్మన్



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 28: తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీకి నూతనంగా నియమితులైన పాలకవర్గాన్ని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి నూతనకల్లు కు గురువారం పిలిపించి అందరిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గిరిధర్ రెడ్డి ని వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మరియు డైరెక్టర్లు అందరూ కలిసి శాలువతో సన్మానించారు.

## మియాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృషి: కార్పొరేటర్ ఉప్పలపాటి



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్ లో తలెత్తినటువంటి డ్రైనేజీ సమస్యను జలమండలి డీజీఎం వెంకటేశ్వర్లు స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పరిశీలించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ.. మియాపూర్ లో తలెత్తిన హాభూగర్భ డ్రైనేజి సమస్యను సివారేజ్ బోర్డు అధికారులతో కలిసి పరిశీలించారు.డ్రైనేజీ సమస్య పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ఎమ్మెల్యే హాఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, డివిజన్ గా తీర్చిదిద్దుతామని హాఉప్పలపాటి శ్రీకాంత్ హాపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ సునీత గారు,వర్క్ ఇన్స్పెక్టర్ లింగయ్య,స్థానిక నాయకులు మహేందర్ ముదిరాజ్, రామచంద్ర గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ ముదిరాజ్, సాయి గౌడ్, సతీష్ చారి,తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఏ ఎల్ రాష్ట్ర 2వ మహాసభను జయప్రదం చేయాలి

బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ ఎ ఎల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్ళ పల్లి సత్యనారాయణ



నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 28: తుంగతుర్తి లో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్(ఐ ఎ ఎల్) రాష్ట్ర 2 వ మహాసభ పోస్టర్ ను తాళ్ళ పల్లి సత్య నారాయణ ఆవిష్కరించి మాట్లాడుతూ ఈనెల 30 డిసెంబర్ 1 న జరగనున్న రాష్ట్ర రెండో మహాసభల్లో హైకోర్టు న్యాయమూర్తులు అదే విధంగా సీనియర్ న్యాయవాదులు పాల్గొంటారని తెలియజేశారు న్యాయవాదుల సమస్యలపై ఈ మహాసభలో చర్చించి తీర్మానాలు చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ మహాసభల్లో న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎ ఎల్ జిల్లా ఆర్గనైజ్ సెక్రెటరీ గుగులోత్ రాజారామ్ న్యాయవాదులు బి.సతీష్ బానోత్ ప్రతాప్ , పులి చెర్ల శ్రీనివాస్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్స్ విస్తరణ లో గైడింగ్ లాయన్స్ పాత్ర కీలకం- కుందూరు వెంకట్ రెడ్డి



హనుమకొండ, నవంబర్ 28 (నమస్తే హైదరాబాద్) సర్టిఫైడ్ గైడింగ్ లయన్ శిక్షణా తరగతులను హన్మకొండ శ్రేయా హెూటల్ నందు గురువారం విజయవంతం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గైడింగ్ లయన్ యెక్క విశిష్టతను తెలిపారు. గైడింగ్ లయన్ ప్రోగ్రామ్ కొత్తగా చార్టర్ చేయబడిన, స్థాపించబడిన లేదా పునర్నిర్మాణంలో ఉన్న క్లబ్‌లకు సహాయం చేయడానికి రూపొందించబడిందని, ఈ శిక్షణ పొందిన వారు లాయనిజం వ్యాప్తి లో ముందువరుసలో ఉంటారని, లయన్స్ క్లబ్స్ విస్తరణ లో గైడింగ్ లాయన్స్ పాత్ర కీలకం అని అన్నారు. జిల్లా లీడర్షిప్ కోఆర్డినేటర్ డా. అజిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో మల్టిపుల్ కౌన్సిల్ సెక్రటరీ, తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ లయన్ ఎన్. వెంకటేశ్వరరావు ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ శిక్షణా కార్యక్రమం లో శిక్షణ పొందిన 32 మంది గైడింగ్ లయన్స్ నూతన క్లబ్స్ తీసుకొని రావడం లో కృషి చేయాలని కోరారు. శిక్షణ అందించడానికి విచ్చేసిన లయన్ డిచ్ పల్లి నరసింహా రాజు, మర్రి ప్రవీణ్, మొదటి ఉప జిల్లా గవర్నర్ డా%××% చంద్రశేఖర్ ఆర్యా మరియు ఎ. బిక్షపతి చాలా అద్భుతంగా శిక్షణ అందించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా హాజరైన రెండో ఉప జిల్లా గవర్నర్ నరహరి సుధాకర్ రెడ్డి, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సయ్యద్ హబీబ్, జిల్లా పి. ఆర్. ఓ. కటంగూరు రాంగోపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు.

## నవోదయ కాలనీలో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్ ( శేరిలింగంపల్లి న్యూస్) : గచ్చిబౌలి డివిజన్ లో నెలకొన్న సమస్యలంకు శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే అరికపూడి గాంధీ అన్నారు.గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నవోదయ కాలనీలో హావాసులుతోహాఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి హాసమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తమ కాలనీలో ఉన్న డ్రైనేజీకి అవుట్ లెట్ హాసమస్య పై చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే హాగాంధీని హా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కోరారు. ఈక్రమంలో స్పందించిన ఎమ్మెల్యే హాఅక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. డ్రైనేజీకి అవుట్ లెట్ ను ఏర్పాటుచేసి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ప్రతిపాదనలు సిద్ధం హాకాగానే నిధులు మంజూరు చేయించి త్వరగా పూర్తి చేసి ప్రజల కష్టాలు తీరుస్తామని తెలిపారు.ఈ హాసందర్భంగా హాగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ గారు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తల్లెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఇప్పటికే డివిజన్ పరిధిలో అనేక సమస్యలను పరిష్కరించామని, ఇంకా ఏ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఈ విశాలాక్షి, జలమండలి మేనేజర్ అభిషేక్ రెడ్డి నరేంద్ర రెడ్డి,నవోదయ కాలని అధ్యక్షులు వేంకటేశ్వర రావు,నవోదయ కాలని వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజాపాలన విజయోత్సవ కళాయాత్ర




దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) : జనగామ జిల్లా కలెక్టర్ జిల్లా సమాచార పౌరసంబందాల శాఖ అధికారి డీపీఆర్వో పల్లవి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పాలన విజయో త్సవాల సందర్భంగా జనగామ టీమ్,తెలంగాణ సాంస్కృతిక సారధి ప్రజా పాలన కళా యాత్ర లో భాగంగా దేవరుప్పుల మండలంలోని గురువారం సింగరాజుపల్లి,నిర్మాల,పెద్దమదూర్గ్రామాల్లో ప్రభుత్వం అమలుపరుస్తున్న అభయహస్త ఆరు గ్యారాంటీల పథకాలు మహాలక్ష్మి పథకంలో ఆర్టీసీ బస్సులల్లో మహిళాలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రెండు లక్షల ఋణమాఫీ,సన్న వడ్లకు ఐదు వందల బోనస్సు,గృహజ్యోతితో నిరుపేదల ఇండ్లకు ఉచిత కరెంట్,ఆరోగ్యశ్రీతో పదిలక్షల రూపాయల ఉచిత వైద్యఖర్చు,మహిళా సాధికరతకు మహిళలకు వడ్డీలేని రుణాలు,యువత నైపుణ్యం కొరకు స్కిల్స్ డెవలప్మెంట్,నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన వంటి పథకాలు ప్రవేశపెట్టారని గ్రామ ప్రజలకు తమ ఆటపాటల ప్రదర్శనలతో చైతన్యం పరచడం జరిగింది, ఈ కార్యక్రమంలో, జనగామ జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షులు గట్టగల్ల సంజీవ,పిన్నింటి రత్నం,బానోత్ గణేష్,కేమిడి కనుకరాజు, పన్నీరు శ్రీనివాస్,బీజ్జురి చందు,అనపర్తి స్వప్న,చెదిరి పద్మ,రంజాన్ భి సల్ల చామంతి,సల్ల మమత,తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అజీజ్ ఖాన్

### – శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కుడా చైర్మన్



హనుమకొండ, నవంబర్ 28 (నమస్తే హైదరాబాద్) హనుమకొండ జిల్లా గ్రంథాలయం సంస్థ చైర్మన్ గా మొహమ్మద్ అజిజ్ ఖాన్ రెండవ సారి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యే లు, ఇతర ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బస్వారాజు సారయ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, రాష్ట్ర నాయకులు దొమ్మటి సాంబయ్య, రాష్ట్ర గ్రంథాలయం సంస్థ చైర్మన్ రియాజ్, తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. తొలుత జిల్లా కేంద్ర గ్రంథాలయంలోహాసరస్వతి చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సభను ఉద్దేశించి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలో మేదో శక్తిని పెంపొందించాలంటే, మేధావులను తయారు చేయాలన్న గ్రంథాలయలు వారధిగా ఉంటాయన్నారు. ప్రస్తుత సమాజంలోహాఇంటర్నెట్ కాలంలో గ్రంథాలయాలకుహాఆదరణ కరువైందన్నారు. నూతన చైర్మన్ గా ఎన్నికైన అజిజ్ ఖాన్ గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకు రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి సమయానుకూలముగా సముచిత స్థానం కల్పించే బాధ్యత తనది అని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. గతంలో తాను చైర్మన్ ఉన్నప్పుడుహాగ్రంథాలయాల్లో ఇంటర్నెట్ (వైఫై ) సేవలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 పెన్షన్ పథకం వెంటనే అమలు చేయాలి

## పేర్ల నాగయ్య అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 28:వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి 12,000 వేల పెన్షన్ పథకం వెంటనే అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పేర్ల నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తుంగతుర్తి మండల కేంద్రంలో తాహసిల్దారు గారికి వినతిపత్రం ఇచ్చి అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 55% మంది వ్యవసాయ కార్మికులుగా జీవిస్తున్నారని, వారికి ఎలాంటి రక్షణ లేదని, చాలీచాలని కూలి గింజలతో అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. సంవత్సరం మొత్తంలో పనులు దొరకక, అందులో దొరికిన రోజు సరి అయిన వేతనం లభించక చాళీచాలని కూలీలతో జీవిస్తున్నారని అన్నారు. ఇంట్లో ఆర్థిక ఇబ్బందుల మూలంగా తమ పిల్లలను బడికి పంపక బాల కార్మికులు గా మారుస్తున్నారని, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఆర్థికంగా లేకపోవడం మూలాన హాస్పటల్ కి వెళ్లి ఆరోగ్యాన్ని కాపాడుకోలేకపోతున్నారని ఆందోళన చెందారు. కావున ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వ్యవసాయ కార్మికులకు ఐడి కార్డులఇచ్చి, మూడు ఎకరాల్లోపు భూమి కలిగిన వారిని కూడా వ్యవసాయ కార్మికులుగా గుర్తించి వారందరికీ వెంటనే సంవత్సరానికి 12,000 రూపాయల పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని గుర్తు చేశారు. గత ప్రభుత్వం కూడా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చక పోవడంతో ఎన్నికలలో వారికి తగిన జవాబు లభించింది అన్నారు. మీ ప్రభుత్వం కూడా అమలు చేయకపోతే ప్రజలు సరైన సమయంలో స్పందిస్తారని హెచ్చరించారు. ఈ పథకాన్ని వెంటనే అమలు చేయకపోతే తమ సంఘం ఆధ్వర్యంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొడ్డలి నరసయ్య, వేరుపుల లక్ష్మన్న, మామిడి సుధాకర్, రాయిల రాజ్ కుమార్, శీలం లింగయ్య, రాయపురం రామ్మూర్తి, ఆకారపు యాకూబ్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మారు జోడు రాంబాబు



దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) జనగాం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు గురువారం ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వరికల రతన్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన అరెకుల అధ్యక్షుడు గరీడే భాస్కర్ , వరికల్ అంజయ్య, దూదాటి మైసరావు, గరడే హరీష్, శ్రీధర్, దుక్కడిమోహన్, తిమ్మాపురం అనిల్, కృష్ణమూర్తి, చిన్న సోమాజి, తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు దీక్ష దివస్ -పల్ల సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్) మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు, జనగాం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తలపెట్టిన దీక్ష దివాస్ ఈరోజు శుక్రవారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు 300 నుండి 500 వరకు బైక్ ర్యాలీతో భారీ ఎత్తున బయలుదేరాలని పిలుపునిచ్చిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణపై కేసీఆర్ చెరగని ముద్ర వేశారని. 2009 మల్లశ తెలంగాణ ఉద్యమ ఉవ్వెత్తున ఎగసిపడుతున్న రోజుల్లో ఉద్యమాన్ని అణగదొక్కడం కోసం ఉమ్మడి సర్కార్ నిర్ధాక్షణయం వ్యవహరించింది . దీంతో తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష ఆయన ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 29 నవంబర్ 2009 వ సంవత్సరంలో కెసిఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. నిధులు నీళ్లు నియామకాల కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక. తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చడం కోసం తాను సచ్చుడో తెలంగాణ తెచ్చుడో అన్న నినాదంతో ఆమరణ దీక్షకు దిగారు కెసిఆర్. కెసిఆర్ వెంట నిలబడిన 3.5 కోట్ల మంది ఇప్పుడు అవే పరిస్థితిలు. నిర్బంధాలు మరో సంకల్ప దీక్ష చేపట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

# జనాభా ధమాషా ప్రకారం రిజర్వేషన్ల అమలుకై పోరాడుదాం

## -డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె. శ్రావణ్.



నవంబర్ 28, హనుమకొండ (నమస్తే హైదరాబాద్) గురువారం ములుగు రోడ్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ (డిఎస్ఎ) ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశిస్తూ డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కె. శ్రావణ్ హాజరై మాట్లాడుతూ ఈ దేశంలో అందరికీ సమాన హక్కులు కల్పించాలని, స్త్రీ- పురుష సమానత్వంకై పోరాడిన గొప్ప మహనీయుడు పూలె అని అసమానతలు, అంటరానితనం ,అస్పృశ్యత, ఆదివాసి, దళిత ,గిరిజన, మైనార్టీ ప్రజలపై దాడులేని సమాజం కోసం పూలె స్ఫూర్తితో పోరాడుదాం అని జనాభా దామాషా ప్రకారం ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల అమలుకై పోరాడాలన్నారు. అదేవిధంగా ఆ సంఘ రాష్ట్ర కో- కన్వీనర్ ఎం. గణేష్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ ఆలోచన విధానంతో ఈ దేశంలో బ్రాహ్మణీయ ఆదిపత్య అగ్రకుల మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడలని, దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా పూలే అందించిన స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం విద్యార్థులపై ఉ ందన్నారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, కాకతీయ యూనివర్సిటీ కన్వీనర్ శివ, జిల్లా నాయకులు సుచేందర్, సాదిక్, అనిల్, అశోక్, రమ్య, సౌమ్య లతో పాటు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడిపల్లి-పర్వతాపూర్ సిసి రోడ్డు పనులు ప్రారంభం

## ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ అమర్ సింగ్,కార్పొరేటర్లు సుభాష్ నాయక్,బండారి మంజుల రవీందర్




మేడిపల్లి (నమస్తే హైదరాబాద్): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి – పర్వతాపూర్ ప్రధాన రహదారి ను నూతన సిసి రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మేయర్ అమర్ సింగ్ 2వ డివిజన్ కార్పొరేటర్ సుభాష్ నాయక్, 15వ డివిజన్ కార్పొరేటర్ బండారి మంజుల రవీందర్ పాల్గొని రోడ్డు పనులను ప్రారంభించారు. నిత్యం అత్యంత రద్దీగా ఉండే మేడిపల్లి పర్వతాపూర్ ప్రధాన రహదారి సరిగ్గా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో కార్పొరేటర్లు సుభాష్ నా యక్ ,బండారి మంజుల రవీందర్ రోడ్డు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేసి నేడు సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, సీనియర్ నాయకులు బండారి రవీందర్,పలువురు డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ మహా గర్జన కరపత్రాలను ఆవిష్కరించిన సుమన్



హనుమకొండ (నమస్తే హైదరాబాద్): యం ఆర్ పీ ఏస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో వారి ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల కేంద్రంలో ఈరోజు మాదిగల మహా గర్జన కరపత్రాలను మార్పిఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు గంగారపు సుమన్ కుమార్ మాదిగ అధ్యక్షతన ఆవిష్కరించడం జరిగినది .ఈనెల 30 వ తారీకు నుండి జిల్లావ్యాప్తంగా స్కూటర్ ర్యాలీలు ప్రారంభం కానున్నాయి ఇట్టి ర్యాలీల యొక్క తేదీలు హనుమకొండ నియోజకవర్గం 30 వ తేదీ నుండి4 వ తేధి వరకు స్టేషన్గన్పూర్ నియోజకవర్గం 5 వ తేది నుండి 9 వ తేది వరకు వర్ధన్నపేట నియోజకవర్గం 15 వ తేదీ నుండి 19 వ తేదీ వరకు హుజురాబాద్ నియోజకవర్గం 20 వ తేదీ నుండి24 వ తేదీ వరకు హుస్నాబాద్ నియోజకవర్గం 26 వ తేదీ నుండి30 వ తేదీ వరకు ఈ స్కూటర్ ర్యాలీని జిల్లా వ్యాప్తంగా జిల్లా స్థాయి నాయకులు నియోజకవర్గాల ఇన్చార్జిలు మండల కన్వీనర్లు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు మాదిగ సోదరులు మహిళా నాయకురాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జనవరి 19 న హైదరాబాదులో జరిగే మాదిగల మహా గర్జన సభకు జిల్లా నుండి వేలాది సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హనుమకొండ జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాతూరి వెంకన్న మాదిగ వి చ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు యం ఆర్ పీ ఏస్ రాష్ట్ర ఉ పాధ్యక్షులు పొలుమారి బాలస్వామి మాదిగ మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర ఉ పాధ్యక్షులు సాతిరి కోమల మరియు యం ఆర్ పీ ఏస్ హనుమకొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొలిమేర గోపి. జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల రాజ్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు గంగారపు యశ్వంత్ జిల్లా అధికార ప్రతినిధి కొడవటి తిరుపతి వి చ్ పి ఎస్ జిల్లా కార్యదర్శి మారపాక రవీందర్ యం ఆర్ పీ ఏస్ జిల్లా కమిటీ సభ్యులు మారుపాక అరుణ్ ధర్మసాగర్ మండల కన్వీనర్ కొట్టే రవీందర్ వే లేరు మండల కన్వీనర్ అందే రాజు నాయకులు మారుపాక మోహన్ అందే ప్రకాష్ మాదిగ మహిళా సమాఖ్య నాయకురాలు పోలిమారి పుష్పమాల ప్రభావతి తదితరులు పాల్గొన్నారు

# ఎంబీబీఎస్ విద్యార్థులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బాసట







హిందూపురం ఎమ్మెల్యే సిని నటుడు బాల కృష్ణ చేతుల మీదుగా 4 గురు ఎంబీబీఎస్ విద్యార్థులకు చెక్కుల పంపిణీ

ఉప్పల్ (నమస్తే హైదరాబాద్ ) : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు ఎంబీబీఎస్ సీటు సాధించిన వారికి ఫీజు చెల్లించడం నిజంగా అభినదనీయం అని హిందూపురం ఎమ్మెల్యే సిని నటుడు బాల కృష్ణ అన్నారు. నాచారం హపర్ మార్ట్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న బండారి లక్ష్మారెడ్డి గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్, మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


# 1000 కిలోమీటర్ల నడిచిన మాలల మహా పాదయాత్ర



ఘట్కేసర్ నవంబర్ 28 (నమస్తే హైదరాబాద్)మేడ్చల్ జిల్లా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నాలు మానుకోవాలి ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహా పాదయాత్ర భద్రాచలం నుండి హైదరాబాద్ వరకు 38 రోజులు వెయ్యి కిలోమీటర్లు 16 జిల్లాలు 35 నియోజకవర్గాలు లో పిల్లి సుధాకర్ మాలల మహాపాదయాత్ర లో భాగంగా ఈరోజు ఘట్కేసర్ మున్సిపాలిటీ కి చేరుకున్న సందర్భంగా ఘట్కేసర్ మున్సిపల్ మాల మహానాడు అధ్యక్షుడు ఎజ్జల రఘు ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టిన పిల్లి సుధాకర్ అన్నకు మహిళలు, మంగళహారతులతో స్వాగతం పలికి నుదుట తిలకందిద్ది ఆహ్వానిస్తున్నారు. ఈ పాదయాత్ర ఘట్కేసర్ చేరుకునేసరికి నేటికీ 1000 కిలోమీటర్లు నడిచారు, ఘట్కేసర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. పిల్లి సుధాకర్ మాట్లాడుతూ అన్నదమ్ముల్లా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య వర్గీకరణ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిచ్చులు పెడుతున్నాయని, ఈ ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బైరు రమేష్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్రీయ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు చిప్పల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవికాంత్, జిల్లా కన్వీనర్ గుజ్జుక పరశురాం, జిల్లా ఉపాధ్యక్షులు పడిగా ఆంజనేయులు, ఘట్కేసర్ మండలం మున్సిపల్ అధ్యక్షుడు ఎజ్జల రఘు, ఉమ్మడి మండల అధ్యక్షుడు గన్మల్ల మల్లేష్, , ప్రధాన కార్యదర్శి గుమ్మడి మురళీమోహన్, స్థానిక నాయకులు మేకల దాసు, మేకల పద్మారావు, నగిల్ల నర్సింగ్ రావు, తదితరులు పాల్గొన్నారు..

# సమగ్ర కుటుంబ సర్వే డాటాఎంట్రీకార్యక్రమాన్ని పరిశీలించిన కొండల్ రెడ్డి

పోచారం నవంబర్ 28 (నమస్తే హైదరబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మండల్, పోచారం మున్సిపల్ పరిధిలోని వెంకటాపురం లోని నీలిమ మెడికల్ కళాశాల లో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీకార్యక్రమాన్ని కమిషనర్ వీరారెడ్డి తో కలిసి పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డిపరిశీలించారు. కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ లో మొత్తం 7162 అప్లికేషన్లు రగా ఇప్పటి వరకు దాదాపు 1950 వరకు డాటా ఎంట్రీ పూర్తి అయ్యింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అంజన్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ వాణి, మున్సీపల్ అధికారులు కిరణ్,సాయి రాజ్, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఆ పొదుపు పథకాల్లో అదిరే వడ్డీ..



బాలికల కోసం సుకన్య యోజన, మహిళలకు మహిళా సమ్మాన్, సీనియర్ సిటిజన్లకు సేవింగ్స్ స్కీమ్, దీర్ఘకాలిక పెట్టుబడి దారుల కోసం పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, కిసార్ వికాస పత్ర తదితర పథకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిపై 7.5 శాతం నుంచి 8.2 శాతం వరకూ వడ్డీని అందిస్తున్నారు. ఒక ఆర్థిక సంవత్సరాన్ని నాలుగు త్రైమాసికాలుగా విభజించి ప్రభుత్వం వివిధ పథకాలపై వడ్డీ రేటును సమీక్షిస్తుంది. ప్రస్తుతం అక్టోబర్ ఒకటిన ప్రారంభమైన మూడో త్రైమాసికం డిసెంబర్ లో ముగుస్తుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ లో విడుదల చేసిన ప్రకటన ప్రకారం మూడో త్రైమాసికంగా వడ్డీరేటులో మార్పు చేయలేదు. ఈ నేపథ్యంలో 8.2 శాతం వరకూ వడ్డీరేటు అందించే పథకాల వివరాలు తెలుసుకుందాం.ఎస్సీఎస్ఎస్ సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్సీఎస్ఎస్) ద్వారా సీనియర్ సిటిజన్లు, విశ్రాంత ఉద్యోగులు స్థిరమైన రాబడి పొందుతారు. ఈ పథకంలో కనీసం వెయ్యి రూపాయల నుంచి రూ.30 లక్షల వరకూ డిపాజిట్ చేయవచ్చు. దీనిపై ఏడాదికి 8.2 శాతం వడ్డీని అందిస్తారు. మూడో త్రైమాసికంలోనూ ఈ రేటు మారలేదు.

పోస్టాఫీసు టైమ్ డిపాజిట్

పోస్టాఫీసు టైమ్ డిపాజిట్ పథకం కాలపరిమితి ఐదేళ్లు ఉంటుంది. దీనిలో కనీసం వెయ్యి రూపాయలు డిపాజిట్ చేయవచ్చు. దీనిపై 7.5 శాతం వడ్డీని అందిస్తున్నారు. అలాగే డిపాజిట్ కు ఆదాయపు పన్ను మినహాయింపు లభిస్తుంది.నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ (ఎన్ఎస్సీ)కి మూడో త్రైమాసికంలో 7.7 శాతం వడ్డీని అందిస్తున్నారు. దీని ద్వారా స్థిరమైన రాబడితో పాటు ఆదాయపు పన్ను ప్రయోజనాలు కలుగుతాయి. డిపాజిట్ చేసిన తేదీ నుంచి ఐదేళ్ల తర్వాత ఖాతా మెచ్యూర్ అవుతుంది. ఈ ప్రభుత్వ ఆధారిత పొదుపు పథకం ద్వారా అనేక ప్రయోజనాలు కలుగుతాయి.

కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ)

కేవీపీలో పెట్టిన పెట్టుబడి 115 నెలల్లో అంటే 9 సంవత్సరాల 7 నెలలకు రెట్టింపు అవుతుంది. ఈ త్రైమాసికంలో ఈ పథకానికి 7.5 శాతం వడ్డీని అమలు చేస్తున్నారు. హామీతో కూడిన రాబడి, స్థిరమైన వడ్డీని అందించే తక్కువ రిస్క్ కలిగిన పెట్టబడి పథకం ఇది.

మహిళా సమ్మాన్ సర్టిఫికెట్

మహిళల అభ్యున్నతి కోసం కేంద్రప్రభుత్వం ఏడాది క్రితం ఈ పథకాన్ని అమలు చేసింది. దీనిలో గరిష్టంగా రూ.2 లక్షల వరకూ ఇన్వెస్ట్ చేయవచ్చు, రెండేళ్ల తర్వాత వడ్డీతో కలిపి అందజేస్తారు. మహిళు తన పేరుమీద, తమ మైనర్ బాలిక పేరు మీద ఖాతా తెరుచుకోవచ్చు. 2025 మార్చి వరకూ మాత్రమే అవకాశం ఉంటుంది. దీనిపై ఏడాదికి 7.5 శాతం వడ్డీని అందిస్తున్నారు.

సుకన్య యోజన

బాలికల భవిష్యత్తు కోసం ఈ పథకాన్ని ప్రారంభించారు. పదేళ్ల లోపు వయసున్న బాలికల పేరు మీద తల్లిదండ్రులు ఈ ఖాతాను ప్రారంభించవచ్చు. దీనిలో డిపాజిట్లకు ఆదాయపు పన్ను శాఖ మినహాయింపు లభిస్తుంది. మూడో త్రైమాసికంలో ఈ పథకానికి 8.2 శాతం వడ్డీని అమలు చేస్తున్నారు.

# పాక్ ఎంతకు తెగించిందో తెలుసా?..



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి సంబంధించి నవంబర్ 29న ఐసీసీ సమావేశం జరగనుంది. ఈ సమావేశానికి బోర్డ్ ఆఫ్ కంట్రోల్ ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా (బిసిసిఐ), పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) సహా బోర్డు సభ్యులందరూ హాజరుకానున్నారు. నిజానికి ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది, అయితే భారత జట్టు పొరుగు దేశంలో పర్యటించేందుకు నిరాకరించింది. అప్పటి నుంచి టోర్నీ ఎప్పుడు, ఎక్కడ జరుగుతుందనే దానిపై వివాదం నడుస్తోంది. దీంతో ఐసీసీ ఈ సమావేశాలను నిర్వహించింది. ఈ సమావేశం తర్వాతే ఛాంపియన్స్ ట్రోఫీపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.సమావేశంలో మూడు ఆప్షన్స్ గురించి చర్చ జరిగినట్లు తెలుస్తుంది. మొదటి ఎంపిక ఏమిటంటే టోర్నమెంట్ హైబ్రిడ్ మోడల్‌లో ఉండాలి. టీం ఇండియా మినహా మిగతా అన్ని మ్యాచ్‌లు పాకిస్థాన్‌లోనే జరగనున్నాయి. రెండవ ఎంపిక ఏమిటంటే, టోర్నమెంట్ పూర్తిగా పాకిస్తాన్ వెలుపల ఆడబడుతుంది, హెూస్టింగ్ హక్కులు %ూజదీ% వద్ద ఉంటాయి. చివరి ఎంపిక ఏమిటంటే, ఈ మొత్తం టోర్నమెంట్ పాకిస్తాన్‌లో ఆడబడుతుంది, కానీ భారతదేశం ఇందులో భాగం కాదు. పాక్ మీడియా నివేదికల ప్రకారం, పాకిస్తాన్ క్రికెట్ బోర్డు మూడవ ఎంపికను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. భారత్ లేకుండానే ఈ టోర్నీని నిర్వహించేందుకు సిద్ధమైనట్లు వార్తలు వస్తున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం హైబ్రిడ్ మోడల్‌ను అంగీకరించబోమని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు %×జజ%కి తెలియజేసినట్లు సమాచారం

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..